# మరింత అభివృద్ధి చేస్తా

- బరిలో ఉన్న అభ్యర్థులను పోల్చి చూడండి
- ఎవరితో నియోజకవర్గం బాగుపడుతుందో వారికే పట్టం కట్టండి
- బార్ అసోసియేషన్ సభ్యులతో మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 23 : మరింత అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీ గెలిపించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. బరిలో ఉన్న అభ్యర్థులను పోల్చి చూడాలని ఎవరు అభివృద్ధి చేస్తారో ఆలోచించాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్‌లో మంత్రి న్యాయవాదులను కలిసి ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎవరితో నియోజకవర్గం బాగుపడుతుందో ఆలోచించి వారికే పట్టం కట్టాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న మహబూబ్‌నగర్ ఈ పదేళ్లలో అభివృద్ధి జరిగిన తర్వాత మహబూబ్‌నగర్‌కు తేడాను గమనించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మహబూబ్‌నగర్‌ను ఒక భాగంగా మారుస్తామని చెప్పారు. నియోజకవర్గం పట్ల తనకు సామాజిక బాధ్యత ఉందని, కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయంగా మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి రాంనాథ్ గౌడ్, న్యాయవాదులు ప్రతాప్‌కుమార్, చంద్రమౌళి, హనుమంతు, జాకీర్, వెంకటరామ శర్మ, జగదీశ్వర్ రెడ్డి, స్వదేశ్ పాల్గొన్నారు.

### మంత్రికి సామిల్ అసోసియేషన్ మద్దతు

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 23 : మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు జిల్లా సామిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మద్దతునిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నవీన్‌పటేల్ కార్యదర్శి ఎండీ సిద్ధికి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శేషు, ముస్తాఫా పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మంత్రిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఎన్నికల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లక్ష మెజార్టీతో గెలిపించేందుకు తాము కష్టపడి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా సామిల్ యూనియన్ సభ్యులు పలువురు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

### మంత్రి శ్రీనన్నకు మద్దతుగా నిలుస్తాం..

- రాష్ట్ర ఓయూ జేఏసీ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 21 : ప్రజాసేవకై మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పోటీ చేసి రెండు పర్యాయాలు ఘన విజయం సాధించి మహబూబ్‌నగర్ ప్రజలకు అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మా సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దత్తాత్రేయ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ పది ఏండ్లలో నీళ్లు, నిధులు, నియామకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేశారన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చొరవతో హైదరాబాద్ తరహా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అమరరాజా లిథియం గిగా కంపెనీ, ఐటీ టవర్, సూపర్ స్పెషాలిటీ దవాఖాన, ట్యాంక్‌బండ్, శిల్పారామం, ఏకో పార్క్, వంటివి నిర్మాణాలు చేపట్టి పాలమూర్ పట్టణానికి కొత్త రూపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితులను చూసి యూనివర్సిటీ విద్యార్థులు చలించిపోయారని గుర్తు చేశారు. ఆనాటి పరిస్థితులు కావాలో.. అభివృద్ధి ప్రధాత కావాలో.. భవిష్యత్తును నిర్ణయించేది మన చేతుల్లో ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అగ్రవర్ణ బీద కుల సంఘాల నాయకులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా మంచి నాయకుడు శ్రీనివాస్‌గౌడ్‌కు అందరం అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి గెలుపునకు కృషి చేద్దామని పేర్కొన్నారు. అలాగే అఖిల భారత యాదవ మహాసభ, వడ్డెర సంఘం, నీలిసంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. జిల్లాను అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఆయా కుల సంఘాలు ప్రకటించాయి. కార్యక్రమంలో ఓయూ జేఏసీ ప్రధాన కార్యదర్శి సత్యాపాల్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, అనీల్, కృష్ణ, నవీన్, కృష్ణారెడ్డి, సత్య, చెన్నకేశవ, యాదవ సంఘం నాయకులు చందు యాదవ్, చెన్నయ్య, నర్సింహ, శివ, యాదయ్య, రామకృష్ణ, మల్లేశ్, వడ్డె చంద్రయ్య పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ అర్బన్ : మంత్రికి మద్దతు తెలుపుతున్న జేఏసీ నాయకులు

# పని చేసి ఓట్లు అడుగుతున్నా..

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



పోతులమడుగులో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, నవంబర్ 23 : గ్రామాల్లో ఎన్నడూ చూడని అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పోతులమడుగు, గోపన్నపల్లి, శేరిపల్లి, హస్నాపూర్, రావులపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాల్లో ఉన్న పరిస్థితులను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో 53గ్రామాలకు బీటీ రోడ్లను, 75 గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌లను నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రచారం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సజావుగా కొనసాగుతాయని, కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచులు కమలమ్మ, శేఖర్, రాములమ్మ, శీనయ్య, ముడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌గౌడ్, సాయిలు, నాయకులు సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రమేశ్‌చందర్, అశోక్‌గౌడ్, రాములురాథోడ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కోస్గిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి, నవంబర్ 23 : అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కోస్గి మున్సిపల్‌లోని 15, 16, 10, 8వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, సింగిల్ విండో వైస్‌చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు బాలేశ్, మాస్టర్ శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు వరప్రసాద్, విజయ్, హన్మంతు, అనంతయ్య, వెంకటేశ్, బిచ్చప్ప, కిష్టప్ప పాల్గొన్నారు.

# ప్రగతిని చూసి ఆదరించండి



పేరపళ్లలో ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డికి మద్దతు తెలుపుతున్న సరాఫ్‌కృష్ణముదిరాజ్

నారాయణపేటరూరల్, నవంబర్ 23 : బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పేట నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేరపళ్ల, కోటకొండ, కొల్లంపల్లి, జాజాపూర్ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఓట్లు రాబట్టుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని, కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చేపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, పీఏసీసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ తాజుద్దిన్, సర్పంచులు శ్రీదేవి, సాయిరెడ్డితోపాటు బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు వేపూరి రాములు, రవీందర్‌గౌడ్, నాయకులు వెంకట్రాములుగౌడ్, మధుసూదన్‌రెడ్డి, జగన్నాథ్, అద్దాల వెంకటప్ప, అలీశేర్, జావిద్, దామోదర్‌రెడ్డి, చందూలాల్, వెంకటేశ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నీచ రాజకీయాలు ఎప్పుడూ చూడలేదు

పేరపళ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సరాఫ్‌కృష్ణ పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతు తెలిపి మాట్లాడారు. నేను ఎన్నో రాజకీయాలు చూశాను కాని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఇలాంటి నీచ రాజకీయాలను ఇంత వరకు చూడలేదన్నారు. పేట ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆయన చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

- కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి
- జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పాతబజార్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 23 : ప్రతి ఇంటికీ మిషన్‌భగీరథ నీళ్లు, 24 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇచ్చి కరెంటు, నీళ్ల కష్టాలు తీర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 5, 21వ వార్డుల్లో గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పాతబజార్‌లోని 21వ వార్డులో పాతబస్టాండ్ ప్రాంతం నుంచి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి కరెంటు, నీళ్లకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కరెంటు, నీళ్లు బాగా వస్తున్నాయని.. ఇప్పుడు ఏలాంటి ఇబ్బంది లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పదేండ్లలో గల్లీ గల్లీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను పూర్తి చేశామని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామని.. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జడ్చర్లలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపిస్తే సౌభాగ్యలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ప్రతినెలా రూ.3వేలు అందుతాయని, రూ.400లకే గ్యాస్ సిలిండర్ వస్తుందని వివరించారు. అలాగే 5వ వార్డులోని నిమ్మబావిగడ్డ ఫిరోజ్‌నగర్‌కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కుల, మతాల కొట్లాటలు లేకుండా అందరూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంటు, నీళ్ల కష్టాలుంటాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కారు గుర్తుకు ఓటు వేస్తామని వృద్ధులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

### ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరికలు

జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 60 మంది ఆటోడ్రైవర్లు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఆటో యూనియన్ సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు గుండు సంధ్య ఆధ్వర్యంలో మహిళలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా చంద్రుతండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. తండా రూపురేఖలు మార్చి, తండాలకే అధికారం కట్టబెట్టిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని తండావాసులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌కు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.